నిజాలు నిర్భయంగా చెప్పే

# చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 08 గురువారం, జనవరి 08, 2026 , పేజీలు - 12 వెల : 2/-

**మంచిమాట**

బాధ కలిగినా, సంతోషం కలిగినా
మనల్ని మనం కౌగిలించుకోలేం,
మన భుజాలమీదపడి మనం
ఏడవనూలేం. ఏ ఫీలింగ్స్‌కి అయినా
'మన' అనేవారు ఉండాలి.
అందుకే ఆత్మీయుల్ని ఎప్పుడూ
దూరం చేసుకోకూడదు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో...

వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా


2లో

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి

విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య


2లో



## సిఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 07 :** సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్

కలెక్టర్లు, అఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్,జనవరి 07 :** తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ మిగతా2లో...



## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ది

అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్,జనవరి 07 :** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు మిగతా2లో...

## గిరిజన సంక్షేమానికి కృషి

ఎప్పుడూ లేనంతగా నిధుల కేటయింపు


రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సీతక్క

**ములుగు,జనవరి 07 :** గిరిజనలు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా రేవంత్ నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మిగతా2లో...



## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

- పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియామకం



**న్యూఢిల్లీ,జనవరి 07 :** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారం నాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళ నాడు -పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమ కాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల మిగతా2లో...

## ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

- ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు




**హైదరాబాద్,జనవరి 07 :** పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. మిగతా2లో...



## ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమీ లేదు
- బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

**ఖమ్మం,జనవరి 07 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శిం చారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించా లని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

- కేంద్రమంత్రి బండి సంజయ్ వినతి



**హైదరాబాద్,జనవరి 07 :** బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లనే రాష్ట్రం పురోగమ నిస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ఉజ్వలంగా ఉందన్నారు. తెలంగాణలో కూడా భవిష్యత్ బాగుండాలని కోరుకుంటు న్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయ న హామీ ఇచ్చారు. ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో పలుచోట్ల బిజెపి బలం చాటింద న్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ బిజెపిని ఆశీర్వదించాలన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో నిర్మించనున్న సింథటిక్ ట్రాక్ స్థలాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. స్థల విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీతో సమీక్షించారు. అనంతరం మిగతా2లో...

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఽాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్-ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్ను నియమించి, ఎన్నికల పక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య పక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలుజారీచేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ది పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'- అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ-కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత.

మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయె న్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు.

# గిరిజన సంక్షేమానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆదివాసీల ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపుదిద్దుకుంటుందని, జాతర పవిత్రతను కాపాడాలని మంత్రి సీతక్క సూచించారు. పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలన్నారు. జాతర నిర్వహణపై ఆదివాసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసం మేడారం జాతర కలకలాం గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని వెల్లడించారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చేటప్పుడు ఆదివాసీ యువజన సంఘాలు సమన్వయం పాటించాలని, వలంటరీ సభ్యులకు, మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీల రవాణాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు వివరించారు. జాతరకు వచ్చే భక్తులు ఏ విధంగా దర్శనం చేసుకోవాలనే అంశంపై ప్రత్యే క రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా జాతరకు ఏర్పాట్లు చేస్తున్నామని, అభివృద్ధిక శ్రీకారం చుట్టామని అన్నారు.

# కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్... ముగ్గురు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్,జనవరి 07 :** జమ్మూకశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందింది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్‌పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.



# చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో...

**వాషింగ్టన్,జనవరి 07 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

**న్యూఢిల్లీ,జనవరి 07 :**
పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లా డుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

# ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమిం చింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విలేకరుల తో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా జమ్మికుం ట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.కోటి వ్యయంతో ఆధునిక పరికరాలను సమకూర్చానని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు చర్యలు తీసుకుంటా మన్నారు. జమ్మికుంటలోని అంబేద్కర్ కాలనీ, హౌసింగ్‌బోర్డ్ కాలనీ ముంపు ప్రాంతాలను కాపాడతానని, వరదకాలువ నిర్మాణాన్ని చేపడతామన్నారు.

# ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు కమిషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కమిషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం.. అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు. అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే.. అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేని, కేటీఆర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు.
జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు


- గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోండి
- ఏ.డి.ఈ ప్రసాద్ బాబు వినతి



**చర్చ, సత్తుపల్లి:** గంగారం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సదస్సును గురువారం రోజున ఏర్పాటు చేయుచున్నారు కాబట్టి, ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు తెలియజేశారు. గంగారం గ్రామంలో33/11_.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచు న్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్ పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 871248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు వార్డుల విభజన






**చర్చ, సత్తుపల్లి:** రాష్ట్రంలో ఇటీవల పంచాయతీ ఎన్నికల సందడి ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగం మరోసారి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం చేసుకుంటుంది. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి ఇటీవల నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా సత్తుపల్లి, కల్లూరు, చైర్మన్ లు, వార్డుల రిజర్వేషన్ల పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు హయాంలో 2005 లో మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీ గా అప్డేట్ అయి తొలిసారి జరిగిన ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్టీ జనరల్ గా మహిళలకు అవకాశం కల్పించడంతో పూచి యశోద తొలి చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. 2014 లో రెండోసారి జరిగిన ఎన్నికల్లో బీసీ మహిళకు రిజర్వ్ కాగా దొడ్డకుల స్వాతి చైర్ పర్సన్ గా గా కొనసాగారు. నగర పంచాయతీ నుంచి అప్గ్రేడ్ అయి 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ జనరల్ గా రిజర్వ్ కావడంతో కూసం పూడి మహేష్, చైర్మన్ గా ఎన్నికై కొనసాగారు. ఈసారి సత్తుపల్లి, నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీలలో ఎవరికి రిజర్వేషన్ అవుతుందని, కల్లూరు సత్తుపల్లి ప్రజల్లో ఆసక్తి రేపుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లు రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు 8 కార్పొరేషన్లు కు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఖరారు చేస్తారు. దీంతో సత్తుపల్లి, కల్లూరు, మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఎవరికి వర్తిస్తుందో ఆసక్తి స్థానిక ప్రజల్లో నెలకొంది. ఎవరికి వారే కులాల సమీకరణలు బేజారు వేసుకుంటూ మున్సిపాలిటీల రిజర్వేషన్ల పై ఎప్పటికప్పుడు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయాలు స్వీకరిస్తున్నారు.

### నూతన మున్సిపాలిటీగా కల్లూరు

కల్లూరు మేజర్ పంచాయతీలో ఏడు పంచాయతీలను విలీనం చేయగా 2025 లో కల్లూరు నూతన మున్సిపాలిటీ గా అవతరించింది. మున్సిపాలిటీలో 20 వార్డులో 18,868 మంది ఓటర్లు ఉండగా 32 వేల పైగా జనాభా ఉన్నారు. కల్లూరు మున్సిపాలిటీ కి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత మండలం కావడం కల్లూరు మున్సిపాలిటీ ఎన్నిక ఈసారి ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే ఓటర్ జాబితా విడుదల చేయడంతో ఆశావాదులు జాబితాలో జల్లెడ పట్టే పనిలో ప్రధాన రాజకీయ పార్టీ రాజకీయ నాయకులు ఉన్నారు. తెలంగాణ లో 2028 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తి అయితే కల్లూరు నూతన అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడుతుందని ఇటీవల పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుందా నేపథ్యంలో మున్సిపాలిటీ పై అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రత్యేకంగా దృష్టి సాధించాయి.

### సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల వార్డుల విభజన

సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులు సరిహద్దులు ఈసారి యధాతథంగా గానే ఉన్నాయి. అయితే ఓటర్ల సంఖ్య పెరగడంతో ఏ వార్డులో ఓట్లు ఏ మేరకు పెరుగుతాయా అంటూ రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నారు. 2020 ఎన్నికల్లో 26, 471 ఓట్లు ఉండగా.. ఈసారి 28,411 మంది ఓటర్లు ఉన్నారు. 1940 ఓట్లు అధికంగా ఉన్నాయి. సత్తుపల్లి 13 వ వార్డులో గత లో అత్యధికంగా 1780 ఓట్లతో పెద్ద వార్డు గా ఉంది. సత్తుపల్లి మున్సిపాలిటీలో ఇటీవల ఈసారి 1923 ఓట్లు పెరిగాయి. సత్తుపల్లిలో 28, 411 మంది. ఓటర్లకు 23 వార్డులుగా విభజన జరగగా కల్లూరు లో 1886 మంది ఓటర్లు ఉండగా 20 వార్డులుగా విభజన జరగగా ఇటీవల ఓటరు తుది జాబితా వెల్లడించడంతో రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి, దీనిపై ఇటీవల ప్రకటించిన ఓటరు జాబితా పై పలు రాజకీయ పార్టీలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. తప్పులు తడకగా ఓటర్ జాబితా ఉందని గత ఐదేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తులను ఓటర్ జాబితాలో ఉంచారని ఒక వార్డ్ లో ఉన్న వ్యక్తులను వేరే వార్డులోకి ఒకే కుటుంబానికి సంబంధించిన ఓట్లు క్రమ పద్ధతిలో లేవని ఓటర్ జాబితా క్షణ్ణంగా క్షత్రస్థాయిలో పరిశీలించి ఎన్నికలు నిర్వహించాలని వివిధ రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

### కొమ్మేపల్లి 226 కుటుంబాలు, 429 మందికి ఓట్లు హక్కు లేనట్లేనా

సత్తుపల్లి సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తీర్ణంలో భాగంగా రీ హ్యాబిటేషన్ కింద కొమ్మేపల్లి గ్రామాన్ని పూర్తిగా తీసుకున్నారు. వారికి సత్తుపల్లి పట్టణం అయ్యగారి పేట రెవిన్యూ 71 లో 226 కుటుంబాలకు పునరావాసం కల్పించారు. కొమ్మేపల్లి గ్రామం ఏర్పడి దాదాపు ఆరేళ్లు కావస్తున్న సత్తుపల్లి మున్సిపాలిటీ కి విలీనంచేయకపోవడంతో గత 2024 పార్లమెంట్ ఎన్నికల లో కిష్టారం పంచాయతీ లో 206 పోలింగ్ బూత్ కింద 2.వార్డు గా 429 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొమ్మేపల్లి గ్రామంలో ఉన్న రెండు వార్డులను 429 ఓటర్లను తొలగించారు.
దీంతో అటు కొమ్మేపల్లి పంచాయతీలో ఇటు సత్తుపల్లి మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎందుకు అవకాశం లేకుండా పోయిందని. ఇటీవల కాలనీవాసులు జిల్లా కలెక్టర్, తాసిల్దార్, ఎంపీడీవో, లను కలిసి పలు మార్లు వినతి పత్రాలు కూడా సమర్పించారు. అయినా అధికారులు వాటిని పరిగణనలోకి తీసుకోకపోవడంతో మున్సిపాలిటీ అటు పంచాయతీ ఎన్నికల్లో కొమ్మేపల్లి కాలనీవాసులు ఓటు హక్కు లేకుండా పోయిందని వాపోతున్నారు, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సత్తుపల్లి మున్సిపాలిటీలో వార్డులను విస్తరించి ఓటు హక్కు కల్పించాలని కాలనీ ప్రజలు జిల్లా స్థానిక అధికారులను వేడుకుంటున్నారు.


# కోర్టు ధిక్కరణ... అంబేద్కర్ కు అవమానం

- కోర్టు వివాదం లో ఉన్న స్థలం లో ఇంటి నిర్మాణం




**చర్చ, బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గాంధీ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన విషయంలో దళితులకు గౌరవం దక్కలేదని అంటున్న సంఘాలు. వివాదంలో ఉన్న అంబేద్కర్ విగ్రహ స్థాపన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టటం సరైన పద్ధతి కాదని, కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా బాక్సులు నిర్మాణం చేపట్టిన వారిపై సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమ కట్టడాన్ని నిలువరించకపోతే స్థానిక దళిత సంఘాలు సంబంధిత అధికారుల ఆఫీసులను ముట్టడి చేసి విడతలవారీగా నిరసన తెలియజేస్తామని తెలిపారు. వివాదంతో కోర్టులో ఉన్న ఇట్టి స్థలంలో వ్యతిరేక నిర్మాణం చేపడుతున్నాడు అంటే ఏ అధికారి, ఏ నాయకుడి అండదండలు ఉన్నాయి అంటూ పలు ఆరోపణలు గుప్పిస్తున్న దళిత నాయకులు. కొందరు అధికారులు నాయకులు అంబేద్కర్ స్థల వివాదంలో భారీ స్థాయిలో ముడుపులు తీసుకున్నట్లు? ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, అందుకనే కోర్టులో ఉన్న స్థల విషయంలో ఏ అధికారి కానీ నాయకులు కానీ అటువైపు కన్నెత్తి చూడటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఆ పై స్థాయి అధికారులైన అంబేద్కర్ విగ్రహ స్థల విషయంలో సొరవ తీసుకొని ఈ అక్రమ కట్టడాన్ని ఆపాలని కోరుతున్న అంబేద్కర్ సంఘ నాయకులు.
సారపాక నూతన సర్పంచ్ ఈ సమస్యపై వివరణ జరిపి అంబేద్కర్ విగ్రహ స్థాపన జరిగేలా చూడాలని కోరుకుంటున్న స్థానిక ప్రజలు మరియు అంబేద్కర్ వాదులు.

# ఉద్యమకారులకు కళాకారుల సంఘీభావం



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** సమస్యల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారులు చేస్తున్న ఒకరోజు నిరాహార దీక్ష బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద చేపట్టారు. కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జమ్మికుంట మండలం ఉద్యమ కళాకారుల కన్వీనర్ బింగి అశోక్ సందర్శించి, సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా బింగి అశోక్ తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్, కళాతపస్వి యేల్ల పోశెట్టి గారి ఆదేశానుసారం కరీంనగర్ జిల్లా ఉద్యమకారులకు సంఘీభావం తెలియజేశామన్నారు. ఉద్యమకారుల కృషితో తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని, కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులకు అన్యాయం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా ఉద్యమకారుల న్యాయమైన కోరికను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండి ఇస్మాయిల్, ఇజం సాంబయ్య, దాసరపు చంద్రమోహన్, ఎండి.అజ్గర్, కావడి తిరుపతి, కళాకారులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న నలుగురి అరెస్ట్

- 9ఎఎ పిస్టల్, 05 రౌండ్స్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లాలో బెదిరింపులకు పాల్పడుతున్న నలుగురిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీ.గీతే అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యాలపు గోవర్ధన్, జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్ అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురిచేయడం, డబ్బు వసూలు చేయడం, భూవివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరన్న సమాచారం మేరకు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని తనిఖీ చేయగా, వీరి వద్ద ఒక్క 9 ఎఎ పిస్తోల్, 05 రౌండ్స్ ల తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసామని, దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను సహించబోమని, చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.




## మౌంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు ఆర్థిక సహాయం కోరుతూ ముఖ్యమంత్రిని కలిసిన బర్మావత్ మోతికుమార్



**చర్చ, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా. సత్తుపల్లి శాసన సభ్యురాలు.డా. మట్టా రాఘమయి దయానంద్ సహాయ సహకారాలతో. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని అథ్లెట్ మౌంటెనియర్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి చెందిన బర్మావత్ మోతికుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మోతికుమార్ తన జీవిత నేపథ్యన్ని, కఠిన పరిస్థితుల్లో సాగుతున్న తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి కి వివరించారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మోతికుమార్ తల్లిదండ్రులు పండ్ల విక్రయంతో జీవనం కొనసాగిస్తున్నారని, స్వంత నివాస గృహం కూడా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అనేక అడ్డంకులను అధిగమిస్తూ పర్వతారోహణ రంగంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ కిలిమంజారో (5,895 మీటర్లు), యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు)ను విజయవంతంగా అధిరోహించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ (8,849 మీటర్లు)ను అధిరోహించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఈ ఘనత ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోని నిరుపేద యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఆశయంతో ఈ సాహస యాత్రను చేపడుతున్నట్లు మోతికుమార్ వెల్లడించారు. మోతికుమార్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి కూడా పాల్గొని, మోతికుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోతికుమార్ ముఖ్యమంత్రి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## యుజిడి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్

- అన్ని కాలనీలలో మొదట డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడమే లక్ష్యం
- డ్రైనేజీ వ్యవస్థ లేకపోతే దోమలు, దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడతారు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** శాతవాహన యూనివర్సిటీ ఎదురు గల శ్రీరాంనగర్ కాలనీలో 15 లక్షలతో నిర్మించబోయే యుజిడి నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. నగరంలోని కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు, దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నరేందర్ రెడ్డి తెలిపారు. అలాంటి కాలనీలకు ప్రాధాన్యతనిచ్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం అనంతరం రోడ్లు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వరాల నర్సింగం, అస్తపురం రమేష్, ఆస్తపురం తిరుమల, మల్లిఖార్జున్, ఊరడి లత, మాధవ రావు, నవీన్ రావు, రవీందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతు మేళాలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాజమాన్య నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతు మేళా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రైతు మేళా జనవరి 9, 2026 తేదీన ఉదయం 9.00 గంటలకు అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, వివిధ పంటల్లో మెరుగైన సాగు పద్ధతులు, సహజ వ్యవసాయం, శాస్త్రీయ పద్ధతులతో ముళ్ళిముడి సాగు వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని తెలిపారు.రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను స్వీకరించి, ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ రైతు మేళా ద్వారా రైతులకు అవసరమైన సమగ్ర సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కావున జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు మేళాలో రైతులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులుపెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్ లో బాణాసంచా కాల్చి అంబరాలు చేసుకున్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరఎవరు. మానకొండూరు శాసనసభ్యులు, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ టిపిసిసి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడడం సంతోషదాయకమని నరేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆరు సంవత్సరాలు పార్టీ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేసినారన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ఎండగట్టి, ప్రజలకు చేరువైయ్యారని, మానకొండూరు శాసనసభ్యుడిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకమైన సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ బిల్లుల ఆమోదం తర్వాతే ఎన్నికలు జరపాలి

- మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లకు తూట్లు
- మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తే ఊరుకోం
- మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయకుంటే వ్యతిరేక పార్టీలను బీసీలు దూరం పెట్టడం ఖాయం
- ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ..పొలాస నరేందర్



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం, బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు కేంద్రంపై రాజకీయ పోరాటం చేయకుండా కోర్టుల ద్వార న్యాయపోరాటం చేయకుండ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకుండానే మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపైన ఉన్న చిత్తశుద్ధి బీసీ వర్గాలకు అర్థమౌతుందని బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ అన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై మరో మారు చర్చిస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి చర్చించకపోవడంపై తీవ్రంగా స్పందించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడిచినట్లు, మున్సిపల్ ఎన్నికల్లో కూడ బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడవాలని చేస్తున్న ప్రయత్నాలను, కుట్రలు, కుతంత్రాలను బీసీ వర్గాలు గమనిస్తున్నారని అన్నారు. బీసీల ఆగ్రహానికి గురి కాక తప్పదని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వ్యతిరేకులకు బీసీలు బుద్ధి చెప్పి తీరుతారని నరేందర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన ప్రభుత్వం, కనీసం పాత రిజర్వేషన్లు 23 శాతం కూడ కల్పించక కేవలం 17 శాతం మాత్రమే కల్పించారన్నారు. బీసీల రాజకీయ చైతన్యంతో, బీసీల ఐక్యతతో రాష్ట్రంలో 12,733 గ్రామ పంచాయతీలకు గాను బీసీలకు 2,275 స్థానాలను రిజర్వు చేస్తే, బీసీల ఐక్యతతో, రాజకీయ చైతన్యంతో మొత్తం 5,190 స్థానాలను కైవసం చేసుకొని బీసీలు సత్తా చాటారని, రాష్ట్రవ్యాప్తంగా 39.5 శాతం విజయం సాధించారని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 పంచాయతీలకు గాను 120 పంచాయతీలను గెలుచుకోని 46.15 శాతం సాధించడం బీసీ వర్గాలకు గర్వకారణమన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తే, పంచాయతీ ఎన్నికల్లో బీసీలు పట్టుదలతో సాధించిన ఫలితాలకంటే, కసితో రెట్టింపు ఫలితాలను మున్సిపల్ ఎన్నికల్లో సాధించడం ఖాయమని నరేందర్ స్పష్టం చేశారు.

# భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షంచుకోవాలి



**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ కాశీ మరకత లింగేశ్వర స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన తొగుట పీఠాధిపతి మాధవ నంద సరస్వతి . వీరితోపాటు తొగుట ఆశ్రమ బ్రాహ్మణోత్తములు పాల్గొన్నారు. అనంతరం శివాలయంలో భక్తులను ఉద్దేశించి తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి అనుగ్రహ భాషణం చేస్తూ ఏకేశ్వరోపాసనలో భగవంతుడు ఏ రూపంలో ఉన్నా పరమాత్ముడు ఒక్కడేనని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఏ విధంగా కొలిచినా ఆ పరమాత్ముని ఆశీస్సులు లభిస్తాయని తెలిపారు.మనిషి సహనాన్ని కోల్పోయినప్పుడు జీవితం సమస్యల గూటిగా మారుతుందని హెచ్చరించారు. కష్టకాలంలో మాత్రమే దేవుణ్ణి ఆశ్రయించడం కాకుండా,ప్రతి రోజు చేసే పనుల్లో ప్రతి నిర్ణయంలో దైవ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. అలా జీవిస్తే వ్యక్తిగత జీవితంతో పాటు సమాజం కూడా సద్గతిలోసాగుతుందని తెలిపారు. భారతదేశంలో జన్మించడం ఒక మహాభాగ్యమని, వేల ఏళ్లుగా కొనసాగుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుని ధర్మమని ఆయన పేర్కొన్నారు.ఈ ఆలయాల్లో భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఆలయ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ధార్మిక జీవనం లో మనం అభివృద్ధి చెందాలని కోరుకోవడంలో తప్పులేదని, కానీ ఇతరులకు కీడు చేస్తూ లేదా ఇతరులను ముంచే విధంగా మన ఎదుగుదల ఉండకూడదని హితవు పలికారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చినప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ హుస్నాబాద్ ప్రాంతవాసులను పేరు పెట్టి పలకరించారు. ప్రస్తుతం హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి పొందడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వేకువజామునే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రవచనాలు వినడంపై స్వామి వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపడమే కాకుండా, మానవతా విలువలతో కూడిన భక్తి మార్గాన్ని ప్రబోధించింది. అనంతరం శివాలయం అర్చకులు రామక అనిల్ శర్మ ఇంట్లో నిర్వహించిన పాదపూజ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.
ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, వ్యాపారులు బెజుగం శ్రీనివాస్, పచ్చిమట్ల రవీందర్, వీరేశం, హుస్నాబాద్ లోని పలు ఆలయాల అర్చకులు ,మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా మాస్టర్ చెఫ్ కార్యక్రమం

- ఆహా ఏమి రుచి , తినరా మైమరచి








**చర్చ ,భద్రాద్రి కొత్తగూడెం:**పాల్వంచ నెహ్రూ నగర్‌లోని స్థానిక నారాయణ పాఠశాలలో బుధవారం మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయణ పాఠశాలల ఖమ్మం జిల్లా ఏజీఎం శ్రీ రాంకీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పాల్వంచకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేష్ పాద్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ పాద్య మాట్లాడుతూ, పిల్లలు పది సంవత్సరాల వయస్సులో తీసుకునే పోషకాహారం వారు నలభై సంవత్సరాల వయస్సు చేరుకునే నాటికి వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ రోజు తాను రుచి చూసిన వంటకాలు తన తల్లి చేసిన వంటలను గుర్తు చేశాయని, వందమంది తల్లుల అద్భుతమైన వంటకాలను ఆస్వాదించే అవకాశం కలగడం ఎంతో ఆనందంగా ఉందని నారాయణ పాఠశాల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. చాలామంది పిల్లలు పోషకాహార లోపాలతో బాధపడుతున్న ఈ సమయంలో, విద్యార్థులకు రోజువారీ ఆహారంలోని పోషక విలువలపై అవగాహన కల్పించేందుకు నారాయణ పాఠశాల చేపట్టిన మాస్టర్ చెఫ్ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. పాల్వంచ నారాయణ పాఠశాల విద్యార్థులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నారని, వారికి సరైన పోషకాహారం అందిస్తున్న తల్లిదండ్రులు , ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందిస్తున్న ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మన సంప్రదాయ వంటకాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వకుండా ఉండాలని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన కల్పించారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మ మాట్లాడుతూ, నారాయణ పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే 'న్యూట్రీడీల్ల కార్యక్రమం ద్వారా విద్యార్థులను కాలానుగుణంగా పండ్లు, ఆకుకూరలు, ఇతర కూరగాయలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సంపూర్ణ పోషక విలువలతో రుచికరమైన వంటకాలు తయారుచేసిన విద్యార్థుల తల్లులను ఆమె అభినందించారు.
ఈ సందర్భంగా పాల్వంచ నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు మాట్లాడుతూ, తమ పాఠశాలలో జంక్ ఫుడ్‌ను పూర్తిగా నిషేధించామని, 'వాటర్ బెల్ల వ్యవస్థ ద్వారా పిల్లలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీరు తాగేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. స్నాక్స్ సమయంలో పిల్లలు పండ్లు, క్యారెట్లు, బీట్‌రూట్ వంటి ఆరోగ్యకరమైన ఇంటి ఆహారం తీసుకునేలా చర్యలు చేపట్టామని చెప్పారు.
మాస్టర్ చెఫ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేయగా, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్ఐ క్రాంతి, ఇ-టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఇ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు రహీమా, కళ్యాణి, శైలజ, ఆలియా, శ్రీలత, ఉష, అఫ్రిన్, జాహ్నవి, ఏఓ వీర, పీఈటీ వినయ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించినందుకు ఏజీఎం రాంకీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్త సమ్మె

- తుమ్మా విష్ణువర్ధన్(సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి)
- పల్లెల్లో విస్తృత ప్రచారం చేయండి
- కళ్యాణం వెంకటేశ్వరరావు(సీఐటీయూ జిల్లా అధ్యక్షులు)




**చర్చ, సత్తుపల్లి:**ఫిబ్రవరి 12 న మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెను తలపెట్టినట్లు సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ స్పష్టం చేశారు.బుదవారం ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో జరిగిన సీఐటీయూ జిల్లా కమిటి సమావేశంలో విష్ణు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను ఎత్తివేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా లేబర్ కోడ్ లు తెచ్చి అమలు చేస్తున్నారని,ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా రోజుకు 08 గంటలు మాత్రమే పని చేయాలని అంతర్జాతీయ పని గంటల చట్టం అమలులో ఉంటే దానిని తొలగించి పని సమయాన్ని 11 గంటలకు పెంచారని,సంఘం పెట్టుకున్నే స్వేచ్ఛ లేకుండా మోదీ సర్కారు చేసిందని,కనీస వేతన ఊసే లేదని కార్మికులను కట్టు బానిసలలా పని చేయించే కుట్రకు పురిగొల్పిందని వివరించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పల్లె పల్లెనా మోడీ లేబర్ కోడ్లు చేసే ద్రోహాన్ని,నిరసిస్తూ జరగనున్న సమ్మె ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 11,12 తేదీలలో మోడీ సర్కారు తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని,ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి జాతిపిత మహాత్మా గాంధీ ను అవమానించడం సరికాదని,నల్ల రైతు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మికసంఘం,రైతుసంఘం,సీఐటీయూ ల ఐక్య కార్యాచరణతో జిల్లాలో జరగనున్న జీపు జాతా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో:జిల్లా కోశాధికారి చలమాల విఠల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మోహన్ రావు,శీలం నరసింహారావు,సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,పిన్నిశీటి రమ్య,ముదాం శ్రీనివాసరావు,జిల్లా ఉపేందర్, ముత్తమాల ప్రసాద్, దొంగల తిరుపతిరావు,బండారు యాకయ్య, నవీన్ రెడ్డి,భూక్యా శ్రీను,కోటేశ్వరి,జెల్లరపు మంగ,కొలికపోగు సర్వేశ్వరరావు,జిక్కుల కృష్ణ,రావ ందాసు, బషీర్, కళ్యాణ్, రాములు,సత్తెనపల్లి నరేష్,వసపొంగు వీరన్న,మల్లికార్జునరెడ్డి,పాపారాణి,బాధావత్ శ్రీను,గాలి వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

■ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఓటర్ జాబితా ప్రక్రియ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీ ఎంతో ముఖ్యమని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. నిర్దేశించిన మార్గదర్శకాలు మరియు కాలపట్టికలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల కొత్త ఓటర్ల చేర్పుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డూప్లికేట్ మరియు అనర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై చర్చించి తగిన సూచనలు అందించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటించాలని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. ఎన్నికల యంత్రాంగం మరియు మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయాన్ని సమీక్షించారు. పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి తాజా ఓటరు డేటాను వినియోగించాలని సూచించారు. అవసరమైన చోట్ల పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాల తయారీ సమయంలో ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని వివరించారు. ఓటర్లలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని చట్టబద్ధ ఫారములు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ విధానాలపై చర్చించారు. ఓటరు జాబితాల తయారీలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత మరి యు న్యాయమైన ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని కమిషన్ పునరుద్ఘాటించింది. అన్ని ముందస్తు చర్యలను సమ యానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పలు సందే హాలను వ్యక్తం చేయగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నివృత్తి చేశారు.

# పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం

■ పోలవరం ప్రాజెక్టుపై మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..

చర్చ: ప్రతినిధి ఏలూరు జిల్లా :

- వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం.
- గతంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అయ్యుంటే... రూ.440 కోట్లతోనే నిర్మాణం జరిగేది.
- ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేది.
- 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు చాలా నష్టం జరిగింది.
- డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కూడా నాటి ప్రభుత్వం దానిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంది.
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి ఆరేడేళ్లు జాప్యం అయింది.
- జాప్యం కావడం వల్ల ఖర్చులు పెరిగాయి.
- డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్ల భారం పడింది.
- వచ్చే ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తాం
- పోలవరం మెయిన్ డ్యాం దాదాపు పూర్తి అయింది.
- ఎంబాంక్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.
- ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించాం.
- పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశాం
- పునరావాసం కోసం అవసరమైన భూ సేకరణ కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించాం.
- అతిపెద్ద ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేయబోతున్నాం.
- పోలవరం కుడి, ఎడమ కాలువలు... టన్నెళ్ల ద్వారా కనెక్టివిటీ పెంచుతాం.
- ఎడమ కాలువ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.
- విశాఖ వరకు పోలవరం నీళ్లను తీసుకెళ్తాం.
- విశాఖ, అనకాపల్లి జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం.
- అలాగే పోలవరం కాలువల ద్వారా పారే గోదావరి జలాలతో దారి పొడుగునా ఉన్న మైనర్ ఇరిగేషన్, చెక్ డ్యాంలను నింపుతూ వెళ్తాం.
- పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేయగలిగాం... కృష్ణా డెల్టాకు నీరు అందించగలిగాం.
- గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకు తీసుకువెళ్లాం... అక్కడ నీటిని పొదుపు చేసి సీమకు కృష్ణా జలాలు వెళ్లేలా చేశాం.
- దీని వల్ల రాయలసీమకు నీటిని తరలించడం సాధ్యమైంది... ఉద్యాన రంగం అభివృద్ధి చెందుతోంది.
- రాయలసీమలో రిజర్వాయర్లు అన్నింటినీ నింపాం.
- వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు అన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం

2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలనేది లక్ష్యం

- ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం కేవలం 2 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది.
- 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం 72 శాతం పనులు పూర్తి చేసింది.
- పట్టిసీమ ప్రాజెక్టుపై విమర్శలు చేశారు... పట్టిసీమ లేకుంటే రాయలసీమకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు.
- పోలవరం పూర్తి కావాలి... నదులు అనుసంధానం చేయాలి... కరువు రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి... ఇది నా కల.
- పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం గోదావరిలో ముంచేసింది... నిద్రలేని రాత్రులు గడిపా: ముఖ్యమంత్రి
- లిఅంతగా పోలవరం ప్రాజెక్టు నా మనస్సుకు దగ్గరగా ఉంది.
- 2014-19 మధ్య కాలంలో ఇరిగేషన్ కోసం రూ. 65 వేల కోట్లు ఖర్చు పెట్టాం... వైసీపీ కేవలం రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టింది.
- రాయలసీమలో 2014-19 మధ్య కాలంలో రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టాం... వాళ్లు కేవలం రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టారు.
- ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా నేను పర్యటనలు చేస్తుంటే... నన్ను నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసింది.
- పోలవరం స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టు కాదు... ఇది ఒక నెర్వ్ సెంటర్.
- పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం నలుమూలలకు నీటిని అందించేలా ప్రణాళిక చేసుకోవచ్చు.
- గోదావరి-కృష్ణా డెల్టా అనుసంధానం జరగాలి.
- సీమలో 368 టీఎంసీల నీళ్లు రాయలసీమ రిజర్వాయర్లల్లో ఉన్నాయి... చాలా సంతోషంగా ఉంది.
- ఒక పంటకు నీళ్లవ్వలేని నెల్లూరు జిల్లాలో రెండు పంటలకు నీరు ఇచ్చే పరిస్థితి వచ్చింది.
- రెండు రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరి కాదు.
- తెలంగాణలో దేవాదుల, కల్వకుర్తి, మాధవరెడ్డి లిఫ్ట్ నేనే స్టార్ట్ చేశాను.
- కృష్ణా డెల్టా ఆధునీకరణతో 20 టీఎంసీల నీటిని పొదుపు చేసి... బీమా లిఫ్ట్ పూర్తి చేశాం.
- ఆర్డీఎస్ కు నీళ్లు రాకపోతే... జూరాల నుంచి లింక్ నాల్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 40 వేల ఎకరాలకు నీళ్లందించాం.
- గోదావరి పైనా తెలంగాణలో అలీసాగర్, గుత్ప ప్రాజెక్టులు చేపట్టాం.
- హైదరాబాద్ నగరానికి సాగర్ జలాలు అందించాం.
- తెలుగుజాతి కోసం హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశాం.
- గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి... దేవాదుల ప్రాజెక్టు విస్తరించుకుంటే ఇబ్బంది లేదు.
- పోలవరం నీళ్లను మేం వాడుకుంటే అభ్యంతరం వ్యక్తం చేయడం సబబేనా..
- పోలవరం నీళ్లను వినియోగించుకుని కృష్ణా జలాలను పొదుపు చేసుకుంటున్నాం.
- ఈ పొదుపు చేసిన నీటిని సీమకు మళ్లిస్తున్నాం... అన్నీ కలిసి వస్తే... అవసరమైతే తెలంగాణ కూడా నీళ్లు ఇవ్వవచ్చు.
- రాయలసీమ లిఫ్ట్ ప్రాజె5క్టుపై కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.
- ఓ అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా.?
- రూ. 3528 రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు మంజూరు చేశారు.
- ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజక్టు పనులను ప్రారంభించారు.
- సరైన అనుమతులు లేకుండా పనులు ప్రారంభించారని జరిమానా కూడా పడింది. ఆ పనులను ఆపేయాలని ఎన్జీటీ ఆదేశించింది.
- రూ. 900 కోట్లు కాంట్రాక్టరుకు చెల్లించారు.
- అనుమతుల్లేని ప్రాజెక్టులు మొదలు పెట్టి రూ. 2500 కోట్లు చెల్లింపులు జరిపారు.
- విచ్చలవిడిగా, అడ్డగోలుగా పనులు చేశారు.
- మచ్చుమర్రి ప్రాజెక్టు ద్వారా సీమకు నీటిని తరలించే అవకాశం ఉన్నా... 34 టీఎంసీల నీటిని తరలిస్తామంటూ మరో ప్రాజెక్టు చేపట్టారు.
- సీమలో ప్రాజెక్టులన్నింటికీ నీళ్లతో నింపాం.
- ఎప్పుడూ నీళ్లు చేరని బ్రహ్మసాగర్ రిజర్వాయర్ కూ నీళ్లను పంపించాం.
- వ్యవస్థలను ట్రాక్ లో పెట్టే చేస్తే బురద జల్లుతున్నారు.
- హంద్రీ-నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చాం... కుప్పం వరకు నీళ్లు పారించాం.
- నాపై బురద జల్లితే..వారికే నష్టం.
- దేశంలో నదుల అనుసంధానం జరగాలనేది నా కోరిక.
- సముద్రంలోకి వృధాగా పోయే నీళ్లను వాడుకోగలిగితే.. మేలు జరుగుతుంది.
- తెలంగాణలో వరదలు వస్తే ఏపీని ముంచెత్తుతాయి.
- సముద్రంలోకి పోయే నీళ్లను వినియోగించుకుంటే అభివృద్ధి ఆటో పైలెట్ విధానం లో జరుగుతుంది.
- నా రాజకీయ జీవితంలో చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి.. పూర్తి చేశాను.
- ఏపీలో 90 శాతం ప్రాజెక్టులు తెలుగుదేశం చేపట్టినవే.
- ఇప్పుడున్న వాళ్లకి ప్రాజెక్టులు అర్థం కావు... కానీ రాజకీయం మాత్రం చేస్తారు.
- తెలుగుజాతి అంతా ఒకటే. ఇచ్చి పుచ్చుకునే ధోరణితో వ్యవహరించాలనీ కోరుతున్నాను.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డికి నోటీసులు

హైదరాబాద్ :తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అధికారులు.. ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి నోటీసులు జారీ చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. కేవలం అధికార పక్షమే కాకుండా.. విపక్ష నేతలకు కూడా నోటీసులు అందడంతో ఈ దర్యాప్తు కీలక దశకు చేరుకు ంది. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌లకు కూడా సిటి నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా భావిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సిట్.. తాజాగా ముగ్గురు కీలక వ్యక్తులకు నోటీసులు జారీ చేసింది. కొండల్ రెడ్డి, జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను జనవరి 8వ తేదీన ఉదయం



11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో.. ఆయనతో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితుడిగా కొండల్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు సిట్ అధికారులు ఈ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ (కల్వకుర్తి), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్)లకు కూడా సిట్ అధికారులు నోటీసులు అందించారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న రాజకీయ కోణాలు, ఆ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయనే అంశంపై వీరిద్దరినీ ప్రశ్నించే అవకాశం ఉంది. ఇదే కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారం ఎవరికి చేరింది, దీని వెనుక ఉన్న మాస్టర్ మైండ్ ఎవరు అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.


# ఐబొమ్మ రవికి షాక్ ఆ ఐదు కేసుల్లోనూ

హైదరాబాద్:సినిమాల పైరసీ కేసులో అరెస్టైన ఇమంది రవి అలియాస్ ఐ బొమ్మ రవికి నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. అతడి బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో అతడిపై ఐదు కేసులు నమోదు అయ్యాయి. ఈ ఐదు కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ రవి కోర్టును ఆశ్రయించాడు. తాజాగా, ఈ బెయిల్ పిటిషన్‌లపై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. కేసు దర్యాప్తు దశలో ఉందని, అతను




విదేశాల్లో పౌరసత్వం కలిగి ఉన్నాడని పోలీసులు కోర్టుకు తెలిపారు. బెయిల్ ఇస్తే దేశం దాటిపోయే అవకాశం ఉందని కోర్టుకు విన్నవించారు. దీంతో కోర్టు రవి బెయిల్ పిటిషన్‌లను కొట్టి వేసింది.కస్టడీ రిపోర్టులో కీలక విషయాలు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు గత బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగు చూశాయి. ఐబొమ్మ రవి రెండు రకాలుగా సినిమా ప్రింట్‌అబశ్రీశ్రీలను కొనుగోలు చేశాడు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఐబొమ్మ రవి తన సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు తెలుసుకున్నారు.

# కీలక పరిణామం ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రికి నోటీసులు



హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. (బుధవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.9 గంటల పాటు నవీన్ రావు విచారణరెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

# తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేలా సంక్రాంతి కార్యక్రమాలు

హైదరాబాద్: ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజా న్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ణ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40



మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు.ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీపై కేటీఆర్ విమర్శలు మంత్రి జూపల్లి కౌంటర్.



కేటీఆర్ అవకాశవాద లీడర్ అని, రాహుల్ గాంధీ నిజాయితీ గల లీడర్ అని తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసం చేశాడని, అతడిని నడిబజార్‌లో ఉరి తీయాలని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా మంత్రి జూపల్లి స్పందించారు.రాహుల్ గాంధీ నిజాయితీ గల నాయకుడని, ప్రధాని అయ్యే అవకాశాన్ని సైతం వదులుకున్నారని జూపల్లి ప్రశంసించారు . అలాంటి నాయకుడిని ఉరితీయాలనడం సరికాదని జూపల్లి అన్నారు. తెలంగాణ వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, ఒక్కో దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామని కేసీఆర్ మాటిచ్చారని, ఆ మాట తప్పిన ఆయనకు కూడా ఈ సూత్రం వర్తిస్తుందని జూపల్లి పేర్కొన్నారు. ఉర్దూ యూనివర్సిటీకి ఇచ్చిన భూమిని ఇప్పటివరకు ఎందుకు వినియోగించలేదో వివరణ కోరుతూ కలెక్టర్ నోటీస్ ఇవ్వడంలో తప్పులేదని, ఆ కలెక్టర్‌ను అభినందించాలని జూపల్లి అన్నారు.

# త్వరలోనే పేరూరు ప్రాజెక్టు కాలువ పనులు



**రాప్తాడు(అనంతపురం):** పేరూరు ప్రాజెక్టు కాలువ పనులను ఈ నెలలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గంగులకుంటలో మంగళవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి ఆమె హాజరయ్యారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ తన బొమ్మ వేసుకునేందుకు చూపిన శ్రద్ధ భూసమస్యల పరిష్కారంపై చూపలేదని విమర్శించారు. పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు, జగన్ పత్రిక కథనాలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో టీడీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని, రైతుల నుంచి భూమి సేకరించామని అన్నారు. కొంతవరకూ రైతులకు పరిహారం కూడా ఇచ్చామన్నారు. ఆ తర్వాత ఆరు నెలలకే వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టు విషయంలో తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు ఏదో చేస్తా మంటూ జగన్ రెడ్డితో చేయించారని అన్నారు. ఉన్న రిజర్వాయర్లను రద్దు చేసి మరో రెండింటిని తీసుకొచ్చారని మండిపడ్డారు. భూములిచ్చిన రైతులకు పరిహారం త్వరలో ఇస్తామని తెలిపారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం సిట్ చేతికి ఆ రిపోర్ట్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుల మొబైల్ ఫోన్లకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌రిపోర్ట్ మంగళవారం కోర్ట్‌కు చేరింది. (బుధవారం) కోర్టు నుంచి ఆ రిపోర్టును సిట్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఆ రిపోర్ట్ ద్వారా ఏం బయటపడుతుందో అని నాయకులు, అధికారులు ఆందోళన చెటందుతున్నా ంలిక్కర్ స్కామ్ బయటపడటంతో గతంలో ఫోన్లను నిందితులు నాశనం చేశారు. ఆ ఫోన్లలోని డేటా, కాల్ రికార్డులు, డిలీట్ చేసిన ఫైల్స్ తదితర డిజిటల్ ఆధారాలపై ఫోరెన్సిక్ విశ్లేషణ పూర్తయింది. ఆధునిక సాంకేతిక ద్వారా నాశనం అయిన డేటాను ఫోరెన్సిక్ టీమ్ రికవరీ చేసినట్టు సమాచారం. ఆ రిపోర్ట్ సిట్ చేతికి అందితే కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది ఈరిపోర్ట్ లిక్కర్ స్కామ్ కేసులో కీలకంగాఅవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పిల్.




**అమరావతి:** ఏపీ హైకోర్టులో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయొద్దని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దాఖలు చేసిన పిల్‌ను ఏపీ హైకోర్టు పరిగణిలోకి తీసుకుంది. బుధవారం దీనిపై విచారణ జరిపిన హైకోర్టు మెడికల్ కాలేజీ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిష న్లన్నింటినీ కలిపి ఒకేసారి విచారిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వంతో పాటు ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేసింది. అయితే పిల్‌లో వైసీపీ దాఖలు చేసిన పిల్‌లో కీలక అంశాలు ఉచింది. రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కలశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవాలని వైసీపీ పేర్కొంది. ఆయా కాలేజీల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం ఉండకూడదని కోరింది. ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా మెరుగైన వైద్యం అందించటానికి వీటి ఏర్పాటు చేసినట్టు వైసీపీ తెలిపింది. మెడికల్ కాలేజ్ ల నిర్వహణ బడ్జెట్ ప్రభుత్వానికి భారం లేకుండా అప్పటి ప్రభుత్వం విధానాలను రూపొందించిందని తెలిపింది. మెడికల్ కళాశాలల్లో కొన్ని సీట్లను మాత్రమే డొనేషన్ కి కేటాయించి ఆ డబ్బును ఆసుపత్రులకు వాడే విధంగా మార్గదర్శకాలు అప్పటి ప్రభుత్వం రూపొందించినట్టు తెలిపారు. అందుకే ప్రభుత్వం చేపట్టిన టెండర్లు ప్రక్రియ నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. ౹ాౡా వల్ల వైద్య విద్య దూరం అవటమే కాకుండా విద్యా, వైద్యం పేద ప్రజలకు దక్కకుండా కొనుక్కునే పరిస్థితి వస్తుందని వైసీపీ పేర్కొంది.

# నూటికి నూరు శాతం ఈ క్రాప్ చేస్తున్నాం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** గత ఏడాది మిర్చి సీజన్‌లో చాలా ఇబ్బందులు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి సమీక్ష సమావేశం పెట్టామని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. గత ఏడాది విపరీతంగా మిర్చి పండించారు. ధర అధికంగా ఉండటంతో ఎక్కువ సాగు చేశారు. ఈ ఏడాది ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తే మంచి ధరలు ఉంటాయో ఆ స్థాయిలోనే మిర్చి సాగు చేసేలా అవగాహన కల్పించమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. గత ఏడాది1,90,000 హెక్టార్లలో సాగు చేస్తే ఈ ఏడాది 1,06,000 హెక్టార్లలో సాగు చేశారు. మొక్కజొన్న సాగుకు రైతులు వెళ్లారు. గత ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి పెట్టినా రుణాలు ఇవ్వలేదుఅబశ్రీశ్రీ. ఈ ఏడాది కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్న మిర్చికి రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి మిర్చి గుంటూరు యార్డుకు వస్తుంది. మిర్చి సాగు చేసిన రైతుల వివరాలు రికార్డు చేస్తున్నాం. నూటికి నూరు శాతం ఈ క్రాప్ చేస్తున్నాం. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను పరిష్కరించాం. నల్లి తామర వైరస్ వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం' అని తెలిపారు.

# అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభించిన మంత్రి నారాయణ



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రైతులకు మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. ఇవాళ రెండో విడత భూ సమీకరణ ప్రారంభంకాగా.. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌అబశ్రీశ్రీతో కలిసి పర్యటించారు.. భూ సమీకరణనను ప్రారంభించారు. ఈ క్రమంలో అమరావతి రైతులకు రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. గతంలో అమరావతి ప్రాంతంలో జరిగిన భూసమీ కరణలో భాగంగా.. స్థానిక రైతులకు రుణమాఫీ చేశామని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ గుర్తు చేశారు. రైతులు తమ భూము లపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. అయితే తాను ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని.. ఆయన దీనికి అంగీకరించారని మంత్రి నారాయణ తెలిపారు. ఈ నెల (జనవరి) 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. అయితే రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఇవాళ అమరావతిలో రెండో విడత భూ సమీకరణ మొదలైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఈ ప్రక్రియను ప్రారంభించారు. రాజధాని రైతుల నుంచి అంగీకార పత్రాలను తీసుకుంటున్నారు. ఏపీ ప్రభుత్వం 16,666.57 ఎకరాలను తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల నుంచి సేకరించనుంది. ఈ భూమిని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ పరిశ్రమలు, రైల్వేట్రాక్, ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణాల కోసం సేకరిస్తున్నారు. రైతులకు కేటాయించే స్థలాల అభివృద్ధికి అమరావతి అథరిటీ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. లేఅవుట్లలో ముందుగా రెండు వరుసల రహదారులు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా రైతులకు వారి స్థలాలను అప్పగించాలని అధికారులు యోచిస్తున్నారు. అమరావతి అభివృద్ధిలో ఇది ఒక కీలకమైన అడుగు. వైఎస్సార్‌సీపీ గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లడం, వరల్డ్ బ్యాంక్‌కు నిధులు విడుదల చేయవద్దని లేఖలు రాయడం వంటివి ఆ పార్టీకి అలవాటుగా మారిందని శ్రావణ్ కుమార్ ఆరోపించారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారన్నారు. ఆయన చేసిన అన్యాయం పై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. రాజధానిలో రెండో విడత భూసమీకరణ సందర్భంగా వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చార న్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారించి.. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణను ఎమ్మెల్యే కోరారు. హరిశ్చంద్రపురం ఈనాం భూముల విషయం లోనూ ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. తాడికొండ నియోజ కవర్గంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన మూడు గ్రామా ల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి అన్నారు. భూ సమీకరణ కోసం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే, మంత్రిని స్థానిక రైతులు ప్రశ్నించారు.. అమరావతికి చట్టబద్ధతతో పాటు గా అభివృద్ధి పనులపై ప్రశ్నించారు. మంత్రి నారాయణ, ఎమె ్మల్యే శ్రావణ్‌కుమార్ వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు..

# పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పరిశీలించిన సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష



**అమరావతి, జనవరి 07:** పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులు పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు నాయుడు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకు వెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని సీఎం చంద్రబాబు కోరే అవకాశం ఉందనే ఒక ప్రచారం సైతం సాగుతోంది. ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు.. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 11.00 గంటలకు ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ నుంచి ఆయన బయలుదేరి.. విజయవాడకు చేరుకుంటారు. అర్ధరాత్రి 1:30 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు.

# పవన్ కళ్యాణ్‌ను కలిసిన మధ్యప్రదేశ్ ఎంపీ పుంగనూరు నేతలపై ఫిర్యాదు





**పుంగనూరు :** పుంగనూరులో మధ్యప్రదేశ్ వాసుల సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అధికార యంత్రాంగం వారి కి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రాలు, ప్రాంతా లు వేరువేరైనా మనమంతా భారతీయులమని.. ఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఎక్కడైనా పనులు చేసుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. స్థానికేతరుల పేరుతో అనుమతులు ఉన్నా పనులు చేయకుండా అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసలు విషయానికి వస్తే.. బుధవారం రోజున వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాండ్లా ఎంపీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఫగ్గన్ సింగ్ కులస్తే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమా౦ శంలో ఎస్సీ, ఎస్టీల సంక్షమానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం పరిధిలోని సదుంలో మధ్య ప్రదేశ్ వాసులు గ్రానైట్ మైనింగ్ కోసం అనుమతులు పొందా రని, అయితే స్థానిక నాయకులు మైనింగ్ ప్రక్రియను అడ్డుకుం టున్నారని కులస్తే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ మైనింగ్ ఎలా చేస్తారంటూ బెదిరింపులకు దిగుతున్నారని పవన్ కళ్యాణ్ దృష్టికి తెచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ స్పందించారు. అలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడే వారి పట్ల కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. అనుమతులు ఉన్న వారు నిబంధనలు ప్రకారం మైనింగ్ చేసుకునే ప్రక్రియను అధికార యంత్రాంగం చూస్తుందని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. సదుంలో అనుమతులు పొందిన వారే మైనింగ్ చేసుకు నేలా చర్యలు తీసుకుం టామన్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు మరోవైపు ఏపీలో తీర ప్రాంత అడవుల రక్షణతో పాటుగా ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి గ్రేట్ గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరు లోపు దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ విభాగాలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు.

# నేను ఇక పోటీ చేయను బీజేపీ ఎమ్మెల్యే కీలక నిర్ణయం



**ఏలూరు జిల్లా:** కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తన రాజకీయ భవిష్యత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల నుంచి ఎప్పుడో విరమించుకోవాలనుకున్నానని.. అందరూ కోరుకోవడంతో 2024లో పోటీ చేశానన్నారు. ఎన్నికల్లో ఊహించని మెజారిటీ తనకు వచ్చిందని.. మంచిపనులుచేసి పేరు తెచ్చుకుంటానన్నారు. భవిష్యత్‌లో నేను, నా కుటుంబ సభ్యులు పోటీ చేయమని తెలిపారు. నియోజకవర్గంలో అన్యాయం, అక్రమాలు చేస్తే ఎవరినీ ఉపేక్షంచేది లేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృధా చేయబోమన్నారు. అలాగే ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం సానారుద్రవరం, కైకలూరు మండలం గోనిపాడులో పర్యటించారు. ఆయన తహసీల్దార్లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులందరికి రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. క్రీడలు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. సంక్రాంతి పండుగ సందర్భంగా.. 'జూదాలు వద్దు – సాంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో కైకలూరు టౌన్ పోలీసులు పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ లాంఛనంగా ప్రారంభించారు. కైకలూరు మండలం శృంగవరప్పాడు గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభిం చారు. కామినేని శ్రీనివాస్ గతంలో టీడీపీలో పనిచేశారు.. ఆయన టీడీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దూరమయ్యారు.. 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీలో చేరి కైకలూరు నియోకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. మరోవైపు, రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ప్రజలకు ఆయన ఒక పిలుపునిచ్చారు. 'జూదాలు వద్దు ఉ సాంప్రదాయ క్రీడలే ముద్దు' అనే నినాదంతో పండుగ స్ఫూర్తిని కాపాడాలని కోరారు. కోడి పందాలు, పేకాట వంటి వ్యసనా లకు దూరంగా ఉండి, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే క్రీడలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఒక సీనియర్ నాయకుడు తన రాజకీయ ప్రస్థానం ముగింపుపై ఇంత స్పష్టమైన ప్రకటన చేయడం, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది.

పీఆర్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిన తర్వాత చిరంజీవితో పాటు ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో కొనసా గారు. అయితే 2014 ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి కైకలూరు నుంచి పోటీచేసి గెలిచారు. అనంతరం చంద్రబాబు కేబినెట్‌అబశ్రీశ్రీలో హెల్త్ మినిస్టర్‌గా పనిచేశారు. 2019 ఎన్నికల్లో కామినేని శ్రీనివాస్ పోటీచేయలేదు.. మళ్లీ 2024 ఎన్నికల్లో కైకలూరు నుంచి పోటీచేసి విజయం సాధించారు. తాజాగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన అక్రమ నిర్మాణాల తొలగింపు పోలీసులపై రాళ్ల దాడి



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లోని రామ్‌లీల మైదాన్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కొంతమంది దుండగులు పోలీస్ అధికారులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. దీంతో ఐదుగురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రామ్‌లీల మైదాన్‌లోని తుర్క్‌మన్ గేట్ వద్ద సయ్యద్ ఫైజ్ ఇలాహీ మసీదు, శ్మశాన వాటిక ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. దాదాపు 300 మంది అధికారులు రంగంలోకి దిగారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మంగళవారం రాత్రి తొలగింపు పనులు మొదలయ్యాయి. బుధవారం తెల్లవారుజామున దాదాపు 20 నుంచి 30 మంది దుండగులు అధికారులపై రాళ్ల దాడికి దిగారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించక తప్పలేదు. దుండగుల దాడిలో ఐదుగురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. మసీదుకు సంబంధించిన ఫంక్షన్ హాల్, డిస్పెన్సరీని అధికారులు కూల్చేశారు. రాళ్ల దాడి సంఘటనపై సీనియర్ పోలీస్ అధికారి నిధిన్ వల్సన్ మాట్లాడుతూ.. రాళ్ల దాడి చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిస్థితి ఇప్పుడు నూటికి నూరు శాతం కంట్రోల్‌లో ఉందన్నారు.దాదాపు 100 వీడియోల ద్వారా నిందితులను గుర్తించే పనిలో ఉన్నామని పోలీస్ అధికారి తెలిపారు. గాయపడ్డ మున్సిపల్ సిబ్బంది, పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పేర్కొన్నారు. కాగా, అక్రమ నిర్మాణాలను తొలగించడానికి అధికారులు 30 బుల్డోజర్లు, 50 డంప్ ట్రక్‌లను ఉపయోగించారు. రాత్రికి రాత్రే పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలను తొలగించారు. మసీదు విషయంలో మాత్రం దుండగులు రాళ్ల దాడికి పాల్పడి.. అధికారులను గాయపరిచారు. రాళ్ల దాడికి పాల్పడ్డవారిని వీలైనంత త్వరగా గుర్తించి శిక్షిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# రాజశేఖర్ అంతిమ సంస్కారాలపై అనుమానాలు

**- పూడ్చే సంప్రదాయం ఉన్నా.. మృతదేహాన్ని కాల్చారు**
**- మాజీ మంత్రి శ్రీరాములు**




**బళ్లారి(బెంగళూరు):** బ్యానర్ వివాదంలో నెలకొన్న హింసాత్మకమైన ఘటనలపై ఐదు రోజులుగా నగరంలో ఇరు పార్టీ నాయకులు మీడియా సమావేశంలో ఒకరై ఒకరు ఆరోపణ అస్త్రాలు సంధిస్తున్నారు. జరిగిన ఘటన పరిణామాలను ఎవరికి వారు... వారికి అనుకూలంగా మల్చుకుంటూ మీడియాల ద్వారా ప్రజల్లో ఉత్కాంఠాన్ని రేపుతుండడంతోపాటు రాజకీయ ద్వేషాలు రగులుకోవడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మాజీ మంత్రులు బి. శ్రీరాములు, గాలి జనార్దన్ రెడ్డి మీడియా సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులపై మరో ఆరోపణలకు దిగారు.కాల్పుల ఘటనలో మృతి చెందిన రాజశేఖర్ అంత్యసంస్కారాలపై అనుమానాలు ఉన్నాయన్లి మాజీ మంత్రి శ్రీరాములు అన్నారు. సాధారణంగా హిందూ సంప్రదాయల్లో కొంతమంది మాత్రమే మృతదేహాలను కాలుస్తారని, మిగిలిన వారంతా పూడ్చిపెట్టడం సహజమని, అయితే కాల్పుల్లో మృతిచెందిన రాజశేఖర్ మృతదేహాన్ని పూడ్చిపెట్టకుండా కాల్చడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపించారు. రాజశేఖర్ తండ్రి చనిపోయినపుడు పూడ్చిపెట్టారని, కొడుకు చనిపోతే కాల్చేవిధానం పాటించడం వెనక అనుమానం వ్యక్తం చేయాల్సి వస్తోందన్నారు. సాక్ష్యదారాలు నాశనం చేసే ఉద్దేశంతోనే మృతుడి కుటుంబసభ్యులను బెదిరించి మృతదేహాలను కాల్చినట్లు ఆయన ఆరోపించారు. మృతుడి శరీరంలో ఐదు బుల్లెట్లు వెళ్ళినట్లు.. విషయాలు బయ టకు పొక్కకుండా ఉండేందుకు కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త పడినట్లు తెలుస్తోందన్నారు. రెడ్డి సమాజం సాంప్రదాయం ప్రకారం కుటుంబంలో ఎవరైనా చనిపోతే కాల్చరని, పాతిపెట్టడం వారి సాంప్రదాయమన్నారు. ఘటన తీవ్రతరం అయితే మళ్ళీ పోస్టుమార్టం ఎక్కడ చేస్తారనోనని...కాంగ్రెస్ భయపడి మృతదేహాన్ని కాల్చివేశారని... దీనిపై కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

# 2026లో కొత్త శిఖరాలకు భారత్- ఐరోపా బంధం: విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్



**న్యూ ఢిల్లీ :**భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ల్బంబర్గ్‌లో పర్యటిం చారు. అక్కడ నివసిస్తున్న భారతీయ సమాజం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత్, ఐరోపా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు 2026లో సరికొత్త శిఖరాలకు చేరుకుంటాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంక‌ర్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ల్బంబర్గ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రపంచ రాజకీయాల్లో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో ఐరోపాకు భారత్ మరింత ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, అనిశ్చితి పెరిగిందని జైశంకర్ తెలిపారు. ప్రతి దేశం తమ ప్రయోజనాలను అంచనా వేసుకుంటూ, ప్రమాదాలను తగ్గించుకునే మార్గాలను అన్వేషిస్తోం దన్నారు. ఇదే సమయంలో విశ్వసనీయమైన, దీర్ఘకాలిక భాగస్వా మ్యాలను నిర్మించుకోవాలనే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తున్నాయని చెప్పారు. ఈ పరిణామాలే భారత్‌ఉయూరోపియన్ యూనియన్‌ను మరింత దగ్గర చేస్తున్నాయని పేర్కొన్నారు. 2026లో ఐరోపా దేశాలతో సంబంధాల కోసం భారత్ తన సమయాన్ని, శక్తిని మరింత ఎక్కువగా కేటాయిస్తుందని జైశంకర్ స్పష్టం చేశారు.“నేటి దౌత్య సంబంధాల వెనుక ఒక బలమైన కారణం ఉంది. ప్రస్తుతం ప్రపంచం అస్థిరతతో ఉంది. దీనివల్ల ప్రతి దేశం తమ సొంత ప్రయోజనాలను, ప్రమాదాలను పునఃసమీక్షించుకుంటున్నాయి. తమపై ఎటువంటి ప్రమాదాలు లేదా నష్టాలు పడకుండా ఎలా జాగ్రత్త పడాలో ఆలోచిస్తున్నాయి. అదే సమయంలో, దేశాలన్నీ తాము పూర్తిగా నమ్మదగ్గ అత్యంత సన్నిహిత భాగస్వామ్యాల కోసం, దృఢమైన స్నేహ బంధాల కోసం అన్వేషిస్తున్నాయి. ఈ పరిణామాలే భారత్, ఐరోపా సమాఖ్యలను మరింత దగ్గరయ్యేలా చేస్తున్నాయి” – భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్‌తుది దశకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ – ఐరోపా సమాఖ్య మధ్య టీఏ) చర్చలు ప్రస్తుతం అత్యంత కీలకమైన, నిర్ణయాత్మక దశకు చేరుకున్నాయని మంత్రి వెల్లడించారు. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చడంలో ఐరోపా సమాఖ్యలో కీలక సభ్యదేశమైన ల్బంబర్గ్ మద్దతు చాలా కీలకమన్నారు. తన పర్యటనలో భాగంగా ల్బంబర్గ్ ప్రధాని, ఉప ప్రధాని, గ్రాండ్ డ్యూక్‌లతో జరిపిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని జైశంకర్ తెలిపారు. ప్రధానంగా అంతరిక్ష రంగం, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది భారత్ నిర్వహించనున్న ‘ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ల గురించి కూడా మంత్రి ప్రస్తావించారు. సాంకేతికత అనేది సామాన్యుల జీవన ప్రమాణాలను పెంచేలా ఉండాలన్నది ఇరు దేశాల ఉమ్మడి లక్ష్యమని వివరించారు.ల్బంబర్గ్ అభివృద్ధిలో అక్కడి భారతీయ సమాజం పోషిస్తున్న పాత్రను మంత్రి జైశంకర్ ప్రశంసించారు. నేను కలిసిన ప్రతి దేశాధినేత భారతీయ కమ్యూనిటీపై ప్రశంసలు కురిపించారని చెప్పుకొచ్చారు. ఇక్కడి ప్రజలతో భారతీయులు కలిసిపోయిన తీరు, వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని జైశంకర్ అన్నారు. త్వరలోనే ల్బంబర్గ్ నుంచి ఒక పెద్ద వ్యాపార ప్రతినిధుల బృందం భారత్‌లో పర్యటించను ందని, ఇది రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరో మెట్టు ఎక్కించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈయూ నిర్ణయాల్లో ల్బంబర్గ్ కీలకంభారత్‌ఉల్బంబర్గ్ ద్వైపాక్షిక సంబంధాలపై జైశంకర్ ప్రత్యేకంగా మాట్లాడారు. యూరోపియన్ యూనియన్‌అబశ్రీశ్రీలో ల్బంబర్గ్ కీలకమైన దేశమని అన్నారు. ఈయూ ఏర్పాటు నుంచి ల్బంబర్గ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. యూరోపియన్ యూనియన్ నిర్ణయాల్లో ఈ దేశ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈయూతో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని వేగంగా విస్తరించాలనుకుంటున్న ఈ సమయంలో ల్బంబర్గ్ మద్దతు ఎంతో కీలకమని ఆయన మరోసారి స్పష్టం చేశారు.భారత్‌ఉయూరోపియన్ యూనియన్ మధ్య ఎఫ్‌టీఏ చర్చలు ప్రస్తుతం ప్రస్తుతం తుది దశకు చేరుకున్న వేళ జైశంకర్ ల్బంబర్గ్ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందని ఏర్పడింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న సంకేతాలను భారత్ ఇచ్చింది.

# మహారాష్ట్రలో వింత రాజకీయం బీజేపీ, కాంగ్రెస్ పొత్తు



**మహారాష్ట్ర:** మున్సిపల్ ఎన్నికల్లో అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. ఉప్పు నిప్పులా ఉండే బీజేపీ- కాంగ్రెస్ కలిసిపోయాయి. అంబర్‌నాథ్ ప్రాంతానికి మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఈ రెండు పార్టీలు జట్టుకట్టాయి. ఉపముఖ్యమంత్రి ఏక్?నాథ్ శిందే నేతృత్వంలోని శివసేనకు అధికారం దక్కకుండా ఉండేందుకు ఈ అరుదైన కూటమి ఏర్పాటయ్యింది. దీంతో పాటు అకోట్ మున్సిపల్ స్థానం కోసం మజ్లిస్?తోనూ పొత్తు పెట్టుకుంది బీజేపీ. అయితే, బీజేపీ- కాంగ్రెస్ పొత్తుపై మహారష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన నేతలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బీజేపీ ఎప్పుడూ కాంగ్రెస్, ఏఐఎంఐఎంతో పొత్తు పెట్టుకోదు. ఇలాంటి కూటములు ఆమోదనీయం కాదు. పార్టీ కూడా దీనిని సహించదు. ఒకవేళ ఏవరైనా స్థానిక బీజేపీ నేతలు అధిష్ఠానం ఆమోదం లేకుండా ఈ పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు ప్రయత్నిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. స్థానిక నాయకులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం పార్టీ నిబంధనలను ఉల్లంఘించమే అవుతుంది. వీరిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం.ఎదేవేంద్ర ఫడణవీస్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిబీజేపీ- కాంగ్రెస్ కూటమిలోని 32 మంది కౌన్సిలర్ల మద్దతుతో బీజేపీకి చెందిన తేజశ్రీ కరంజులే ఇక్కడ మేయర్ పదవిని చేజిక్కించుకున్నారు. వీరిలో 16 మంది బీజేపీ, 12 మంది కాంగ్రెస్, నలుగురు ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం)కి చెందిన వారు ఉన్నారు. అయితే, మేయర్ పదవి కోసం కాంగ్రెస్‌తో బీజేపీ చేతులు కలపడంపై శిందే వర్గానికి చెందిన శివసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎప్పుడూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడే బీజేపీ, ఇప్పుడు పొత్తు పెట్టుకోవడాన్ని శివసేన ఎమ్మెల్యే బాలాజీ కినికార్ ప్రశ్నించారు. ఇది తమకు వెన్నుపోటు పొడవడమేనని విమర్శించారు. అయితే, ఈ విమర్శలను బీజేపీ ఉపాధ్యక్షుడు గులాబ్రావ్ కరంజుల్ పాటిల్ కొట్టిపారేశారు. అంబర్‌నాథ్‌లో శివసేనతో పొత్తుకు తమ పార్టీ ఎన్నో ప్రయత్నాలు చేసినా, దానినుంచి సానుకూలమైన స్పందన రాలేదన్నారు. ఈ సందర్భంగా శిందే పార్టీపై అవినీతి ఆరోపణలు చేశారు.కాంగ్రెస్, మజ్లిస్‌తో ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్న క్రమంలో బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు శివసేన ఉద్ధవ్ వర్గం నేత, ఎంపీ సంజయ్ రౌత్. బీజేపీని డబుల్? స్టాండర్డ్స్? పార్టీగా అభివర్ణించారు. కాంగ్రెస్ రహిత భారత్ కావాలని నినాదాలు ఇస్తున్న బీజేపీ తిరిగి వారితోనే ఎన్నికల కోసం పొత్తు పెట్టుకుందని ఆరోపించారు. వీర్ సావర్కర్ సిద్ధాంతంపై నమ్మకం లేని అజిత్ పవార్ పార్టీ ఎన్సీపీతోనూ బీజేపీ పొత్తు పెట్టుకుందని విమర్శించారు.“బీజేపీ ఒక డబుల్ స్టాండర్డ్స్ పార్టీ. వారు మజ్లిస్‌తో పాటు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంది. కాంగ్రెస్ రహిత భారత్ కావాలని ప్రధాని మోదీ నినాదాలు ఇస్తున్నారు. కానీ అదే బీజేపీ నేతలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఇలాంటి ద్వంద్వ విధానాలు ఉన్న పార్టీని నమ్మకండి. వీర్ సావర్కర్ సిద్ధాంతాన్ని నమ్మని అజిత్ పవార్? నేతృత్వంలోని ఎన్?సీపీతోను పొత్తు పెట్టుకున్నారు. ఒకవేళ మీకు సావర్కర్ అంటే ఇష్టం ఉంటే ఎన్‌సీపీని కూటమి నుంచి బయటకు పంపండి.”ఒసంజయ్ రౌత్, శివసేన ఉద్ధవ్ వర్గం నేతకాగా, అంతకుముందు పింప్రి- చించ్వడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో విడిపోయిన పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ), తన బంధువు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ)తో కలిసి ఎన్నికల్లో పోటీ చేయనుంది. ఈ మేరకు అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది.29 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు కాగా, ముంబయి (బీఎంసీ)తో సహా 29 మున్సిపల్ కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి. ఓబీసీ రిజర్వేషన్ల వివాదం కారణంగా, సుమారు నాలుగేళ్లుగా ఈ ఎన్నికలు పెండింగ్?లో ఉన్నాయి. అయితే, ఇటీవలె సుప్రీంకోర్టు ఈ స్థానిక సంస్థల ఎన్నికలను 2026 డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించింది. అటు రిజర్వేషన్లు కూడా 50 శాతానికి మించకూడదని స్పష్టం చేయడంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ సుక్మా జిల్లాలో 26 మంది లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏడుగురు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. లొంగిపోయిన మావోయిస్టుల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వారు ఉన్నారని అధికారులు వెల్లడించారు. వీరిపై రూ.64 లక్షల రివార్డు ఉన్నట్లుగా సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఇప్పటికైనా మావోయిస్టులు హింసాత్మక మార్గాన్నిజనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు.

# వేడెక్కిన తమిళ రాజకీయాలు ఎన్డీయే కూటమిలో చేరిన పీఎంకే



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలుదగ ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీ ఎంకే, బీజేపీ కూటమి తో పట్టాలి మక్క ల్ కట్టి (గ్రావీఖ) చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళ నాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడి యాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది ‘విక్టరీ అలయెన్ణ అని ప్రకటిం చారు.అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రధమార్ధంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# హిందువులు కానివారిపై ఆంక్షలు విధించాలి



**డెహ్రాడూన్:** హిందువులు కాని వ్యక్తులపై ఆంక్షలు విధించాలని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నాయకురాలు డిమాండ్ చేశారు. హిందువుల కాని వారు గంగా ఘాట్‌లలో ప్రవిత్ర స్నానమాచరించడంపై నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ( ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో 2027లో అర్ధ కుంభమేళా జరుగనున్నది. ఈ నేపథ్యంలో వీహెచ్‌పీ నాయకురాలు సాధ్వి ప్రాచి మీడియాతో మాట్లాడారు. కుంభమేళా ప్రాంతాన్ని ‘అమృత క్షేత్రం’గా ప్రకటించాలని, హిందువులు కాని వారి ప్రవేశంపై కఠినమైన ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.కాగా, ఇటీవల కొంత మంది మహిళలు ఢిల్లీ నుంచి హరిద్వార్‌కు వచ్చి దురుద్దేశంతో పవిత్ర స్నానాలు చేశారని సాధ్వి ప్రాచి ఆరోపించారు. హిందువుల పవిత్ర స్థలాల్లో ఇలాంటి ‘జిహాదీ కార్యకలాపాలు’ కుంభమేళా వంటి మతపరమైన సమ్మేళనాలకు ముప్పు కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు జిహాదీ శక్తులు కుంభ్ ప్రాంతంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి ఒక చట్టాన్ని అమలు చేయాలని సాధ్వి ప్రాచి కోరారు. హిందువులు కాని వారు ఈ ప్రాంతంలో ఆస్తుల కొనుగోళ్లపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మక్కా, మదీనా వంటి ప్రదేశాలలో ముస్లిమేతరులపై ఉన్న ఆంక్షలతో సమాంతరంగా హరిద్వార్‌లో కూడా అలాంటి నిబంధనలు వర్తింపజేయాలని ఆమె అన్నారు.

# బంగ్లాదేశ్ లో మరో హిందువు మృతి దాడి భయంతో పారిపోతూ



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ లో మరో హిందువు మరణించాడు. స్థానికులు దాడికి ప్రయత్నిస్తుండగా పారిపోతూ ఒక కాలువలో దూకి, ప్రాణాలు కోల్పోయాడు. నౌగావో జిల్లాలోని, మొహదేవపూర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతుడిని 25 ఏళ్ల మిథున్ సర్కార్ గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిథున్ సర్కార్ ను చోరీ చేశాడనే నెపంతో స్థానికులు గుంపుగా వెంటాడి పట్టుకునేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో మిథున్ పారిపోతూ పక్కనే ఉన్న కాలువలో దూకి రక్షించుకోవాలనుకున్నాడు. కానీ, కాలువలో దూకి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని ఫైర్ సిబ్బంది సహాయంతో బయటకు తీసి, పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు.సహా మైనారిటీలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. 2024 నుంచి ఈ దాడులు జరుగుతుండగా.. గత నెల నుంచి తీవ్రస్థాయికి చేరాయి. అందులోనూ గత నెలలో అక్కడి విద్యార్థి నేత షరీఫ్ ఒస్మాన్ హదీ హత్య తర్వాత హిందువులపై దాడులు పెరిగిపోయాయి.దీపు చంద్రదాస్, ఖోకోన్ చంద్ర దాస్, మణి చక్రవర్తి వంటి పలువురు హిందువులపై అక్కడి మూకలు దాడిచేసి హత్య చేసిన సంగతి తెలిసిందే. 2022 లెక్కల ప్రకారం బంగ్లాదేశ్ లో 13.1 మిలియన్ల హిందువులున్నారు. అంటే అక్కడి జనాభాలో 7.9 శాతం.



## న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు సిద్ధమైన శ్రేయస్ అయ్యర్

భారత క్రికెట్ జట్టుకు శుభవార్త, ఎందుకంటే వన్డే జట్టు వైస్ ్ప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఫిట్ అని ప్రకటించారు. జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న భారత్-న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో అయ్యర్ ఆడవచ్చు. దీజజ× భారత జట్టులో చేర్చింది, అయితే శ్రేయస్ అయ్యర్ ఆడటం అతని ఫిట్‌నెస్ ఆధారంగా ఉంటుందని కూడా చెప్పింది. దైనిక్ జాగరణ్ ప్రకారం, న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌గా ఉన్నాడు. గత కొన్ని రోజులుగా దీజజ× సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతని శిక్షణ పూర్తయింది. నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ ఎుూ లక్ష్మణ్ ఇ-మెయిల్ ద్వారా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ నివేదికను సమర్పించారు. భారత జట్టులోకి తిరిగి రాకముందు శ్రేయస్ అయ్యర్ 2 మ్యాచ్‌లు ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. అతను విజయ్ హజారే ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో పునరాగమనం చేశాడు. ఆ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతూ అయ్యర్ 82 పరుగులు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన లీగ్ మ్యాచ్‌లకు అయ్యర్‌ను ముంబై జట్టుకు ్ప్టెన్‌గా నియమించారు. అతను జనవరి 8న పంజాబ్‌తో తన రెండో మ్యాచ్ ఆడనున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో క్యాచ్ పడుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్‌కు గాయమైంది. రక్తస్రావం కారణంగా అతని పరిస్థితి చాలా తీవ్రంగా మారింది, అతను ×జఖలో కూడా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు సుదీర్ఘ చికిత్స ప్రక్రియ తర్వాత అయ్యర్ పూర్తిగా కోలుకున్నాడు. న్యూజిలాండ్ ాణ× సిరీస్ కోసం భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (్ప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ్ఎల్ రాహుల్ (ఫ్టిట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (ఫ్టైస్ ్ప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (ఫ్టిట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్

## మహిళల కోసం జెమిమా రోడ్రిగ్స్ సరికొత్త అవతారం



మహిళా క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ మైదానంలో ఎంత చురుగ్గా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆమె అదే ఉత్సాహంతో మహిళల సాధికారత, భద్రత దిశగా ఒక కీలక అడుగు వేశారు. మహిళల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా హెల్మెట్‌లను రూపొందించే ట్వారా కంపెనీతో జెమిమా దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఆమె కంపెనీలో ఈక్విటీ భాగస్వామిగా వ్యవహరిస్తారు. మహిళలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని, తమ రక్షణను తామే చూసుకోవాలనే స్పృహ కల్పించడంలో జెమిమా క్రియాశీలక పాత్ర పోషించనున్నారు. ఈ భాగస్వామ్యం గురించి జెమిమా రోడ్రిగ్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "క్రీడలు మనకు క్రమశిక్షణ, నిలకడ, నమ్మకాన్ని నేర్పుతాయి. సామాన్య మహిళలకు వారి దైనందిన జీవితం కూడా ఇవే విషయాలను నేర్పుతుంది. మహిళలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటే వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అలాగే సరైన భద్రత ఉంటే వారికి మరింత ధైర్యం వస్తుంది. ట్వారా కంపెనీ ఈ రెండు అంశాలపై దృష్టి సారించింది. అందుకే ఈ భాగస్వామ్యం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని ఇస్తోంది" అని ఆమె తెలిపారు. భవిష్యత్తులో మహిళా రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త డిజైన్లను తీసుకురావడంలో జెమిమా తన సలహాలను కూడా అందించనున్నారు. ట్వారా వ్యవస్థాపకురాలు అల్పనా పరీదా మాట్లాడుతూ.. జెమిమా వంటి స్ఫూర్తిదాయకమైన క్రీడాకారిణి తమ కంపెనీలో చేరడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. జెమిమాలో ఉన్న క్రమశిక్షణ, ఉత్సాహం, లక్ష్యం పట్ల ఉన్న స్పష్టత.. తమ కంపెనీ ఆలోచనలతో సరిగ్గా సరిపోతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ కంపెనీ హెల్మెట్‌లు ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా 600కు పైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే 2026 నాటికి ఆఫ్‌లైన్ రిటైల్ మార్కెట్‌లోకి ప్రవేశించి, ప్రతి నగరంలోని స్టోర్లలో తమ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది.

# ఇండియాలో మ్యాచ్‌లు ఆడాల్సిందే

**• బంగ్లాదేశ్‌కు ఐసీసీ వార్నింగ్!**



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌లు భారత్ నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్‌లో ఆడాల్సిన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది. వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్‌గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయండతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రికెట్ జట్టును భారత్‌కు పంపబోమని బంగ్లా క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్‌నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్ దాస్ ్ప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్ కూడా చోటు దక్కించుకున్నాడు. ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్‌లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్ నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. 'బంగ్లా ప్రీమియర్ లీగ్ నుంచి నన్ను తొలగించారు అనే ప్రచారం జరుగుతోంది. అయితే అందులో ఎలాంటి నిజం లేదు. బీపీఎల్ నుంచి వైదొలగాలని నేనే వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నాను. నాకు దేశమే ముఖ్యం. తర్వాతే ఇంకేదైనా. నిజాయతీ, గౌరవం, అభిరుచితో కొన్ని సంవత్సరాలుగా క్రికెట్‌కు సేవ చేసే అవకాశం నాకు లభించింది. దాన్ని మాత్రం కొనసాగిస్తాను. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు' అని రిధిమా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## పీఎస్ఎల్‌లో ఆడనున్న ముస్తాఫిజుర్ రెహ్మాన్



2026 నుండి తొలగించిన రెండు రోజులకే బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ పాకిస్తాన్ సూపర్ లీగ్ (ఖూూ) వైపు మొగ్గు చూపాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను రిలీజ్ చేయడం వివాదాలకు కేంద్రమైంది. భారత్ వద్దను పంపించిన కొన్ని రోజుల్లోనే అతడు పాకిస్తాన్ క్రికెట్ లీగ్ లో ఆడాలని నిర్ణయం తీసుకున్నాడు. దీని వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయా అని చర్చ జరుగుతోంది. కొన్ని వారాల క్రితం జరిగిన 2026 మినీ వేలంలో రూ. 9.20 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయాడు. కోట్ల రూపాయలకు కేకేఆర్ అతడ్ని తీసుకుంది. కానీ బంగ్లాదేశ్ లో హిందూవుల వరుస హత్యలతో కేంద్రం సూచనతో బీసీసీఐ ముస్తాఫిజుర్ ను రిలీజ్ చేయాలని కేకేఆర్ కు సూచించింది. కేకేఆర్ అదే పని చేసింది. అదే బౌలర్ తాజాగా తక్కువ ధరకు ఆడుతున్నాడు. మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీపడి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కేకేఆర్ రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. దీని తరువాత, బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసకు సంబంధించిన కారణాలతో భారతదేశంలో అతనిపై నిరసనలు ప్రారంభమయ్యాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కీలక నిర్ణయం తీసుకుంది. దీని కారణంగా షారుఖ్ ఖాన్ జట్టు కేకేఆర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తమ స్క్వాడ్ నుండి తొలగించింది. నుండి తొలగించిన తర్వాత ముస్తాఫిజుర్ పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో చేరాడు. అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పేసర్ చేరికను ప్రకటించారు. ముస్తాఫిజుర్ ఎనిమిదేళ్ల తర్వాత తిరిగి ఆడుతున్నాడు. అతను గతంలో లాహోర్ ఖలందర్స్ కు ప్రాతినిథ్యం వహించాడు. డ్రాఫ్ట్ జనవరి 21న జరగనుండగా లీగ్ మార్చి 23న ప్రారంభమవుతుంది. ముస్తాఫిజుర్ ఖూూ నుండి నిష్క్రమించిన తర్వాత, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కఠినమైన వైఖరిని అవలంబించింది. ×జజకి బీసీబీ లేఖ రాస్తూ, టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ మ్యాచ్‌లన్నీ భారతదేశం నుంచి శ్రీలంకకు తరలించాలని కోరగా అందుకు ఐసీసీ నిరాకరించినట్లు సమాచారం. భద్రతా కారణాలను సాకుగా చెబుతోంది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఖూూ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం చేయకుండా నిషేధించం తెలిసిందే. భారత్ లో ఆడేందుకు రావడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిరాకరిస్తోంది. ఒకవేళ అలా రాని పక్షంలో నష్టపోయేది బంగ్లా జట్టు మాత్రమే.



## వైభవ్ సూర్యవంశీ ఊచకోత...

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ మరోసారి దుమ్మురేపాడు. అండర్ 19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్ మూడో మూడో మ్యాచ్‌లో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సెంచరీతో చెలరేగాడు. తనదైన విధ్వంసకర బ్యాటింగ్‌తో 63 బంతుల్లోనే శతకం సాధించాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్‌లతో 127 పరుగులు చేశాడు. అతనికి తోడుగా ఆరోన్ జార్జ్(106 బంతుల్లో 16 ఫోర్లతో 118) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అండర్ 19 జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 393 పరుగులు చేసింది. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంటాండో సోని(3/61) మూడు వికెట్లు తీయగా.. జాసన్ రోల్స్(2/59) రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ అండర్ 19 జట్టుకు ఓపెనర్లు ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 63 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. 171.62 స్ట్రైక్‌రేట్‌తో 10 సిక్స్‌లు, 9 ఫోర్లతో వీరవిహారం చేశాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అతను క్యాచ్ ఔటవ్వడంతో తొలి వికెట్‌కు నమోదైన 227 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ కాసేపటికే ఆరోన్ జార్జ్ ఔటవ్వగా.. వేదాంత్ త్రివేది(34), మోహమద్ ఇనామ్(19 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) రాణించారు. ఇప్పటికే ఈ సిరీస్‌ను భారత అండర్ 19 టీమ్ 2-0తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది.

## వరల్డ్‌కప్‌నకు కివీస్ జట్టు ప్రకటన

**- శాంట్నర్ ్ప్టెన్సీలో బరిలోకి కివీస్**

2026 వరల్డ్‌కప్‌నకు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు మిచెల్ శాంట్నర్ ్ప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే ఇటీవల వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌లో అదరగొట్టిన పేసర్ జాకబ్ డఫ్ఫీకి ఈ జట్టులో చోటు దక్కింది. దీంతో 31ఏళ్ల డఫ్ఫీ తొలిసారి తన ్రీర్‌లో వరల్డ్‌కప్ టోర్నీ ఆడనున్నాడు. ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, డేవన్ కాన్వే, డారిల్ మిచెల్, టిమ్ సైఫర్ట్‌లతో బ్యాటింగ్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తుంది. కాన్వేతోపాటు ఫిన్ అలెన్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇక ్ప్టెన్ శాంట్నర్, ఇష్ సోధి, మిచెల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర నాలుగురు ఆల్‌రౌండర్లను ఎంపిక చేశారు. ఈ ప్లేయర్లు బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్‌లోనూ రాణించగల సత్తా ఉన్నవాళ్లు. అలాగే మ్యాచ్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, ఆడమ్ మిల్నే, జిమ్మి నీషమ్ లాంటి టాప్ క్లాస్ బౌలర్లతో బౌలింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తుంది. ఈ స్టార్ బౌలర్ల క్యాంప్‌లో ఆర్సీబీ స్టార్ జాకబ్ డఫ్ఫీ ఉండనున్నాడు. అలా బ్యాటింగ్, బౌలింగ్‌లో కివీస్ జట్టు పటిష్ఠంగా కనిపిస్తుంది. ఐపీఎల్ స్టార్ ఫ్రాంచైజీ ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో జాకబ్ డఫీని రూ.2 కోట్ల బేస్‌ప్రైజ్‌కు దక్కించుకుంది. గతేడాది డిసెంబర్‌లో అతడు వెస్టిండీస్‌పై టెస్టు సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న డఫీని కివీస్ బోర్డు వరల్డ్‌కప్ ఎంపిక చేసింది. 2025లో డఫీ మొత్తం 39 ఇన్నింగ్స్‌ల్లో 17.11 యావరేజ్‌తో 81 వికెట్లు నేలకూల్చాడు.



దీంతో అతడు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్‌లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. ఇక ప్రస్తుతం అద్భుతమై ఫామ్‌లో ఉన్న డఫీని వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దింపడం పక్కా! భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా వచ్చే నెల 07న టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ 08న జరగనుంది. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే శ్రీలంకలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. లేదంటే భారత్‌లోనే తుది పోరు ఉంటుంది. ఈ టోర్నీ కోసం ఇప్పటికే భారత్ సహా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికాతో సహా అనేక దేశాలు తమతమ జట్లను ప్రకటించేశాయి. ఇంకా మరికొన్ని జట్లు తమతమ స్క్వాడ్‌లను ప్రకటించాల్సి ఉంది. వరల్డ్‌కప్‌కు న్యూజిలాండ్ జట్టు : మిచెల్ శాంట్నర్ (్ప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి

# 'మన శంకరవరప్రసాద్ గారు' సందడి షురూ..

## భారీ ధరకు తొలి టిక్కెట్ కొన్న అభిమాని

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథనాయికగా నటించారు. సినిమా విడుదలకు కొన్ని రోజులే ఉండటంతో ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. చాలా చోట్ల టికెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి.

ఈ క్రమంలో, కోనసీమ జిల్లా అమలాపురంలోని వెంకటరమణ థియేటర్‌లో జరిగిన ఒక ప్రత్యేక ఈవెంట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. చిరంజీవి యువత అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రీమియర్ షో మొదటి టికెట్ కోసం వేలం నిర్వహించారు. ఈ వేలంలో మెగా అభిమాని, జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారావు పాల్గొని, ప్రీమియర్ షో మొదటి టికెట్‌ను ఏకంగా 1.11 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన మొత్తాన్ని చిరంజీవి చారిటబుల్ ట్రస్టుకు అందజేస్తామని అభిమాన సంఘం నాయకులు తెలిపారు. తనకు తొలి టికెట్ దక్కడంపై సుబ్బారావు సంతోషం వ్యక్తం చేశారు.

ఇక సినిమా విషయానికి వస్తే, చిరంజీవి ఉ అనిల్ రావిపూడి కాంబినేషన్ కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా ప్రోమోలు, పాటలు,



ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సినిమాపై హైప్ రోజురోజుకూ పెరిగిపోతోంది. సినిమాకి సెన్సార్ నుంచి యూ/ఏ సర్టిఫికెట్ దక్కింది. మొత్తం నిడివి 2 గంటల 42 నిమిషాలు. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ ఒక గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మాణంలో తెరక్కిన ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ఈ రోజు సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ జరగనుండటంతో ఇప్పటికే అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.

## సంక్రాంతి సినిమాల నిర్మాతలకు

# హైకోర్టులో ఊరట

### టికెట్ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశం

**'రాజాసాబ్, 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాలకు మేలు**

**సింగిల్ బెంచ్ తీర్పు ఈ చిత్రాలకు వర్తించదని స్పష్టం చేసిన కోర్టు**



సంక్రాంతి బరిలో నిలిచిన 'ది రాజాసాబ్, 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ రేట్ల పెంపుదలపై నిర్మాతలు చేసుకున్న వినతిని పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్ జనవరి 9న, చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోల కోసం నిర్మాతలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుని, హైకోర్టును ఆశ్రయించారు.

దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్, టికెట్ రేట్ల పెంపును నిరాకరిస్తూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు 'పుష్ప-2', 'ఓజీ', 'అఖండఅబశ్రీశ్రీ2', 'గేమ్ ఛేంజఅబశ్రీశ్రీర్' వంటి చిత్రాలకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ రెండు సంక్రాంతి చిత్రాలకు ఆ తీర్పు వర్తించదని తేల్చిచెప్పడంతో నిర్మాతలకు ఊరఅబశ్రీశ్రీట లఅబశ్రీశ్రీభించినఅబశ్రీశ్రీట్లైంది.

# మా ఇంటి బంగారంతో సమంత




సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తొ ఉండండి..

మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు.

'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

-------

# శీతాకాలంలో గ్లామర్ తో హీట్ పుట్టిస్తున్న నభా నటేష్!



కార్తికేయ 2 సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న నిఖిల్ సిద్ధార్థ్ ఆ తర్వాత అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం చేసి ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేదు. ఆ తర్వాత స్వయంభు మూవీని ప్రకటించారు. వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల విడుదలకు నోచుకోలేదు. పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా వస్తున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్త మీనన్ తో పాటు ప్రముఖ బ్యూటీ నభా నటేష్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. 2026 ఫిబ్రవరి 13న విడుదల కాబోతోంది. తెలుగు , తమిళ్ , కన్నడ, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానున్న నేపథ్యంలో అటు టీజర్లు, మేకింగ్ వీడియోలు ఇప్పటికే యూట్యూబ్లో అందుబాటులోకి వచ్చి ఆడియన్స్ కి సినిమాపై అంచనాలు పెంచేసాయి. ఇందులో నిఖిల్ ఒక యోధుడిగా కనిపిస్తున్నారు. ఇటు విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అటు నభా నటేష్ కూడా సోషల్ మీడియా వేదికగా గ్లామర్ ను వలకబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకోవడమే కాకుండా తన సినిమాపై అంచనాలు పెంచే ప్రయత్నం చేస్తోంది అని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాజాగా శీతాకాలంలో హీట్ పుట్టిస్తూ అందాలను ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ తాజాగా నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలలో బ్లేజర్ ధరించిన ఈమె గమ్ బూట్స్ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. కారులో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ.. తన ఫేస్ ఎక్స్ప్రెషన్స్ తో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలకు ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు. ముఖ్యంగా హార్ట్, ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ ఆమెపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. చాలా రోజుల తర్వాత గ్లామర్ వలకబోస్తూ షేర్ చేసిన ఫోటోలకి కొంతమంది వింటేజ్ వైబ్స్ అని కామెంట్లు చేస్తే.. మరి కొంతమంది లేడీ సూపర్ స్టార్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను కామెంట్ రూపంలో తెలియజేస్తూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. మొత్తానికి నభా నటేష్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి.

# మరో అద్భుతానికి తెరలేపనున్న రిషబ్‌శెట్టి!



కాంతార- మూవీతో సైలెంట్‌గా బరిలోకి దిగి కన్నడతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, హిందీ ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచిన హీరో రిషబ్ శెట్టి. విలన్‌గా కెరీర్ ప్రారంభించిన రిషబ్ అనూహ్యంగా -కాంతార- మూవీతో పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిన విషయం తెలిసిందే. కేవలం మౌత్ టాక్‌తో ఐదు భాషల్లోనూ ఈ సినిమాతో సంచలన విజయాన్ని సొంత చేసుకున్నాడు. హీరోగా, దర్శకుడిగా ప్రశంసలు, జాతీయ స్థాయిలో అవార్డుల్ని సైతం దక్కించుకుని కన్నడ నాట మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా మారాడు. ఫస్ట్ మూవీగా మరో ఘనత గత ఏడాది దీనికి ప్రీక్వెల్‌గా రూపొందిన -కాంతార చాప్టర్ 1-తోనూ అంతకు మించిన బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకుని దేశ వ్యాప్తంగా ప్రేక్షకులతో పాటు మేకర్స్‌ని ఆశ్చర్యపరిచాడు. ప్రస్తుతం పాన్ ఇండియా సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్న రిషబ్ శెట్టి ..ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న -జై హనుమాన్-లో టైటిల్ క్యారెక్టర్ పోషిస్తున్నాడు. ఇందులో లార్డ్ హనుమాన్‌గా కనిపించి సర్‌ప్రైజ్ చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. సాశ్రీంశీ =ఘ్రుఃస - రహస్యంగా నిశ్చితార్థం.. పెళ్లి మాత్రం ధూమ్ ధామ్.. ఇక హిందీలో -ది ప్రైడ్ ఆఫ్ భారత్ ఛత్రపతి మహారాజ్-తో పాటు మరో రెండు మూడు క్రేజీ ప్రాజెక్ట్‌లకు రెడీ అవుతున్నాడు. అయితే -కాంతార-తో అద్భుతాన్ని సృష్టించిన రిషబ్‌శెట్టి త్వరలో మరో అద్భుతానికి తెరలేపనున్నాడని తెలుస్తోంది. మలయాళ ఫేమస్ రచయిత, స్క్రీన్‌ప్లే రైటర్ ఎంటీ. వాసుదేవన్ నాయర్ రచించిన పాపులర్ నవల -రండమూళం- ఆధారంగా సినిమా చేయడానికి రెడీ అవుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. -రంగమూళం- మహాభారతాన్ని ఆధారం చేసుకుని భీముని నేపథ్యంలో సాగుతుంది దీంతో ఇదే కథని తెరపైకి తీసుకురావాలనే ప్లాన్‌లో రిషబ్ ఉన్నట్టుగా ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది.

# వాలంటైన్స్ డే రోజు కపుల్ ఫ్రెండ్లీ మూవీ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరో గా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది

